భం గురువాణి

ఏప్రిల్ 17, 2025 సంచిక - 247

# కులానికి శాస్త్రీయ ఆధారం ఉందా?

మన దేశంలో ప్రజలు కులాలవారీగా, జాతుల వారీగా, మతాల వారీగా విడిపోయి ఉన్నారు. ఇరవై శతాబ్దంలో దీనిని చాలా మంది ప్రతిఘటించినారు, జాతి, కుల, మత భావనను కూకటి వ్రేళ్ళతో పెకళించి పారవేస్తామని చెప్పి కంకణం కట్టుకొని చాలా ప్రయత్నం చేసినారు. ఇందులో ముఖ్యంగా మహాత్మా గాంధి, డాక్టర్ అంబేద్కర్‌లు ఎంతో ప్రయత్నం చేసినారు. కాని వారి వల్ల కూడా సాధ్యం కాలేదు. మన దేశంలో ఇప్పటికి కూడ జాతి, కులం, మతం ప్రాతిపదికన రాజకీయాలు చేస్తున్నారు, ప్రజలను మభ్యపెడుతున్నారు, వాళ్ళ పబ్బం గడుపు కుంటున్నారు. అంతే కాని దేశం యొక్క భవిష్యత్తు



ఎదగుదల వీరికి అవసరం లేదు.

అయితే కులానికి ఏమైనా శాస్త్రీయ ఆధారం ఉందా? కులాల గురించి ఏమైనా శాస్త్రాలలో, గ్రంథాలలో ప్రస్తావించినారా అని చెప్పి నేను వెదికినాను. సాధారణంగా హిందువులకు ముఖ్యమైన ఆధార గ్రంథం అంటే 'భగవద్గీత' అని అంటారు. భగవద్గీతలో గీతాచార్యుడు ఈ కులాలు, గోత్రాలు, జాతుల గురించి ఎక్కడైనా ప్రస్తావించినాడేమోనని భగవద్గీతను అంతా వెదికి చూసినాను. " మోక్ష సన్యాస యోగం"లో నలభై ఒకటవ (41వ) శ్లోకంలో గీతాచార్యుడు ఏం చెప్తాడంటే ...

" బ్రాహ్మణ క్షత్రియ విశాం శూద్రాణం చ పరన్తప
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణై:"

మేము గీతను చాలా పూజిస్తాము, కొలుస్తాము, మేము గీత చెప్పినట్లే నడుచుకొంటాము అని చెబుతున్నటువంటి మహానుభావులు మహాత్ములంతా



ఈ శ్లోకాన్ని ఎందుకు వదిలి పెట్టినారు. మరి భగవద్గీతలో కర్మను బట్టి చేసే పనిని బట్టి అక్కడ కులాలను ఏర్పాటు చేసినానయ్యా అని గీతాచార్యుడు చాటి చెప్పినాడు. భగవద్గీతలోనే కాదు, ఏ ధర్మ గ్రంథంలో కూడ ప్రజలను జాతులు, కులాలు, మతాలుగా విడదీసి చూపించ లేదండి. ఈ మధ్యలో వచ్చినటువంటి మతాచార్యులు ప్రజలను కులాల వారీగా మతాల వారీగా విభజించి, వాళ్ళ పబ్బం గడుపుకొంటున్నారు.

కనుక శిష్యభక్తాదులారా ! ఇటువంటి బోధకులతో జాగ్రత్తగా ఉండి జాతి, కుల, మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు పయనించగలరని మనవి.



శ్రీశ్రీ సద్గురు బాబా అన్వరానంద వారివేదాంతోపన్యాసము 05-3-1996 నుండి గ్రహింపబడినది.